ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:31.08.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా ప్రజలు స్వదేశీ ఉత్పత్తులను వినియోగిస్తూ.. దేశాన్ని స్వావలంభన దిశగా నడిపించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

2. దేశంలో యువశక్తికి కొదువ లేదని , ప్రతిభావంతులైన యువతతో భారత్ ప్రపంచానికే ఆదర్శప్రాయమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మన్ కీ బాత్ కార్యక్రమంలో పేర్కొన్నారు.

3. దేశ సమగ్రత, ఐక్యతలను సాధించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఎంతో ఉదాత్తమైనదని, దేశాన్ని ఏకీకృతం చేయడంలో ఆయన చిరస్మరనీయమైన పాత్రను పోషించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

4. రాష్ట్రంలో పురపాలికలు , పంచాయితీలలో వెనుకబడిన తరగుతలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే రెండు బిల్లులను శాసన సభ ఈ రోజు ఏకగ్రీవంగా ఆమోదించింది.

స్వదేశీ

దేశవ్యాప్తంగా ప్రజలను స్వదేశీ ఉత్పత్తులను వినియోగిస్తూ.. దేశాన్ని స్వవలంభన దిశగా నడిపించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈరోజు మన్ కీ బాత్ 125వ సంచికలో ఆకాశావాణి ద్వారా ఆయన తన మనోభావాలను దేశ ప్రజలతో పంచుకున్నారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం అనే భావనను ఉద్యమ స్ఫూర్తితో భారతీయులందరూ స్వీకరించాలని , స్థానిక వస్తువుల వినియోగం అనే అంశాన్ని ఆత్మగౌరవ విషయంగా భావించాలని ఆయన అన్నారు.

BYTE: MODI

NSD

ప్రతిభా సేతు:

దేశంలో ప్రతిభావంతులైన యువశక్తిని వినియోగించుకోవడానికి ప్రతిభా సేతు అనే డిజిటల్ వేదికను రూపొందించామని నరేంద్రమోదీ అన్నారు. యూపీఎస్సీ పరీక్షల్లో స్వల్ప తేడాతో విజయానికి దూరమైన అభ్యర్థులతో ఈ వేదికను రూపొందించామని.. ఇందులో 10 వేల మందికి పైగా యువతకు సంబంధించిన సమాచారం ఉందని ఆయన అన్నారు. వీరి సేవలను ప్రైవేటు కంపెనీలు స్వీకరిస్తూ.. వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రశంసనీయమని ప్రధాన మంత్రి అన్నారు.

BYTE: MODI

NSD

విమోచన దినోత్సవం:

దేశ సమగ్రత, ఐక్యతలను సాధించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఎంతో ఉదాత్తమైనదని , దేశాన్ని ఏకీకృతం చేయడంలో ఆయన చిరస్మరణీయమైన పాత్రను పోషించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనం కాలేని విభిన్న పరిస్థితులు ఆనాడు నెలకొన్నాయని.. ఆయన అన్నారు. నిజాం , రజాకార్లతో వ్యతిరేకంగా ఆపరేషన్ పోలో చేపట్టి.. హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేసిన సర్దార్ పటేల్ దార్శనిక దృష్టి నిరూపమానమని.. ఆయన అందించిన స్ఫూర్తిని దేశ ప్రజలతో మోదీ మన్ కీ బాత్ లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు.

BYTE: MODI

ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ పటేల్ చేపట్టిన సైనిక చర్య ద్వారా హైదరాబాద్ కి విమోచనం కలిగిందని ఇందుకు సర్దార్ పటేల్ కు దేశ ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేయాలని.. ఆయన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని రిటైర్డ్ మేజర్ శివ కిరణ్ ఆకాశవాణితో అన్నారు.

BYTE: శివకిరణ్

NSD

విశ్వకర్మ జయంతి:

దేశంలో సంప్రదాయ హస్తకళలు , కళా నైపుణ్యాలు ప్రదర్శించే విశ్వకర్మ సోదరుల ప్రతిభా పైరుప్యాలు నిరూపమానమైనవని ప్రధానమంత్రి మోదీ వారిని ప్రశంసించారు. తమ నైపుణ్యాన్ని , జ్ఞానాన్ని ఒకతరం నుంచి మరొక తరానికి అందించే హస్తకళాకారులు దేశాన్ని హస్తకళల పరంగా పరిపుష్టం చేస్తున్నారని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

BYTE: MODI

సౌరశక్తి:

సౌరశక్తి ప్రకృతి మనకు అందించిన అధ్భుతమైన సహజ వనరు అని, సౌరశక్తిని వివిధ రీతులలో వినియోగించుకోవడం ద్వారా దేశంలో ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు దోహదం చేయవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా సౌరశక్తిని వినియోగించుకుంటు అధ్భుతమైన ఫలితాలు సాధించిన వివిధ రాష్ట్రాలకు చెందిన కొంత మంది వ్యక్తుల విజయ గాధలను ఈ రోజు మన్ కి బాత కార్యక్రమంలో ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

**SB PM MODI – SOURASHAKTHI**

**PM-MANN KI BAT**

ఇటీవల చోటు చేసుకున్న భారీ వర్షాలు, వరదల వల్ల ఏర్పడిన ప్రకృతి విపత్తులతో దేశంలో ఏర్పడిన ఆస్తి నష్టం, జన నష్టం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రకృతి ఉత్పాతం తనను ఎంతో కలచి వేసిందన్ ఆయన అన్నారు. ఈ సంక్షేభ సమయంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు చేపట్టిన సహాయ సహకారాలు ప్రశంసనీయమైనవని ఈ సందర్భంగా ప్రధానమంత్రి వారిని అభినందించారు.

**SB PM MODI –RAINS**

**ఎం కె బి. రియాక్షన్ :**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం పై పలువురి స్పందన ........

బైట్స్ ............

**అనౌన్స్మెంట్ :**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి ఈ రాత్రి 8 గంటలకు పున:ప్రసారం చేస్తుంది.

రేవంత్ రెడ్డి:

రాష్ట్రంలో పురపాలికలు, పంచాయితీలలో వెనుకబడిన తరగుతలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే రెండు బిల్లులను శాసన సభ ఈ ఉదయం ఏకగ్రీవంగా ఆమోదించింది. పురపాలికల సభ్యులు , అధ్యక్షులు, మేయర్ల స్థానాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రతిపాదించిన తెలంగాణ పురపాలికల చట్టం 2019 సవరణ బిల్లుతో పాటూ , పంచాయతీల రిజర్వేషన్‌పై అమలులో ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసేందుకు ఉద్దేశించిన తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం మూడో సవరణ బిల్లు 2025 కు శాసనసభ ఆమోదం తెలిపింది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష BRSతో పాటూ, BJP, MIM, CPIలు ఈ బిల్లుకు మద్దతు ప్రకటించాయి.

సెప్టెంబరు సెలాఖరు నాటికి పంచాయితీ ఎన్నికలు జరగాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో.. BC లకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

BYTE

ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి.. BC రిజర్వేషన్లపై పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన కోరారు.

MSL

KTR:

BC రిజర్వేషన్ల బిల్లుకు చట్టపరంగా అవరోధాలు ఎదురుకాకుండా ఉండాలంటే.. శాస్త్రీయ విధానాలు అవలంబించాలని, ఇందుకు పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకురావడమే పరిష్కారమని బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు అన్నారు.

BJP సభ్యులు పాయల్ శంకర్ మాట్లాడుతూ... ప్రభుత్వం తన చేతిలో ఉన్న BC సబ్ ప్లాన్ , పదవుల పంపిణీలో BC ల నాయమైన వాటా ఇవ్వాలని సూచించారు.

MIM సభ్యులు జాఫర్ హుస్సేనీ మాట్లాడుతూ.. బిల్లుకు తమపార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు.

CPI కూడా మద్దతు ప్రకటించటంతో బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి.

MSL

వాతావరణం:

రాష్ట్రంలో ఈరోజు, రేపు తేలికపాటు నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆసిఫాబాద్ , మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు పడుతాయని అంచనా వేసింది. అదిలాబాద్ , నిర్మల్, నిజామాబాద్, జగితత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడం, ఉమ్మడి వరంగల్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

DESK